క్లుప్తంగా

వైభవంగా సీతారాముల కల్యాణం



కల్యాణంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల: మండలంలోని సంగెం గ్రామ శివారులో గల గుట్టపై ఉన్న శ్రీసీతారామ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎంపీపీ తోట నారాయణ, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, వైస్ ఎంపీపీ చీటి స్వరూపారాణి, సర్పంచుల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, సర్పంచ్ చెప్యాల నర్సయ్య, ఆలయ ధర్మకర్త చీటి కమలాకర్‌రావు, రాంచందర్‌రావు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణోత్సవం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మల్యాల: మండలంలోని మానాల నల్లగుట్ట శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణోత్సవం గురువారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ నల్లాల లక్ష్మీబుచ్చయ్య, ఉపసర్పంచ్ ఎడిపెల్లి రాజన్న పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

వెల్గటూర్: మండల కేంద్రంలోని 7వ నెంబర్ రాష్ట్ర రహదారిపై గురువారం వెల్గటూర్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, సైబర్ నేరాలు, మహిళల భద్రత గురించి పోలీసు కళాబృందం వారితో ఆడియో, వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. ఎస్సై నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

మల్లాపూర్: ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండిలో గురువారం స్థానిక శివాలయంలో ధ్వజస్తంభం, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ మహేశ్వర్ పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు ఓంకార్, ఆలయ కమిటీ చైర్మన్ రవి పాల్గొన్నారు.

యూరియా అధిక మొత్తంలో వాడొద్దు



రైతులతో మాట్లాడుతున్న ఏవో నాగమణి

కోరుట్లరూరల్: రైతులు తమ పొలాల్లో అవసరమైన మేరకే యూరియా వాడాలని, అధిక మొత్తంలో వాడొద్దని మండల వ్యవసాయ అధికారి నాగమణి సూచించారు. ఈ మేరకు మండలంలోని యూసుఫ్‌నగర్‌లో గురువారం ఆమె పొలాలను పరిశీలించారు. జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేశ్‌గౌడ్, ఏఈవో మమత, గంగాధర్, ధనుంజయ, సత్యనారాయణ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాలు

బుగ్గారం(ధర్మపురి): ధర్మపురి పట్టణానికి చెందిన శ్రీలక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని నాలుగు నిరుపేద కుటుంబాలకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. రంగు లక్ష్మీనరహరిచారి, పప్పుల శ్రీనివాస్, రంగ హరినాథ్, స్తంభంకాడి జగదీష్, కొరిడే కిరణ్‌కుమార్, జైశెట్టి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదపుటంచున జీవనం

- ఇళ్లపైనే చేతికందే ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ వైర్లు
- తొలగించాలని ప్రజల వేడుకోలు
- షిఫ్టింగ్ చార్జీలు చెల్లిస్తేనే లైన్ మార్పిడి అంటున్న అధికారులు

వెల్గటూర్: మండల కేంద్రంలో విద్యుత్ లైన్లు ఇళ్లపైనే వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. దశాబ్దాల క్రితం ఈప్రాంతమంతా వ్యవసాయ భూములుగా ఉన్న సమయంలో వెల్గటూర్ మండల కేంద్రంలోని 7వ నెంబర్ రాష్ట్ర రహదారికి ఇరువైపులా ఒకవైపు 33 కేవీ విద్యుత్‌లైన్, మరోవైపు 11 కేవీ విద్యుత్‌లైన్ ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం మండల కేంద్రం అభివృద్ధి చెందడంతో వ్యవసాయ భూములు కమర్షియల్ భూములుగా మార్చి భూ యజమానులు ప్లాట్లుగా చేసి విక్రయించారు. విద్యుత్ లైన్లను మార్పిడి చేయడానికి రూ.లక్షల్లో ఖర్చవుతుండడంతో చేసేదేమీ లేక తమ ప్లాట్లలో ఇళ్లు నిర్మించుకున్నారు.

చేతికందే ఎత్తులోనే విద్యుత్ వైర్లు..

విద్యుత్ లైన్లు నూతన ఇళ్ల నిర్మాణానికి ఇబ్బందిగా మారాయి. ఇక్కడ గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు అదనంగా మరో రెండు అంతస్తుల వరకు ఇంటి నిర్మాణాలకు అనుమతి ఉండగా, కేవలం మొదటి అంతస్తులోనే ఈ విద్యుత్ లైన్లు చేతికందేంత ఎత్తులో వేలాడుతున్నాయి. దీంతో గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. కరీంనగర్ నుంచి రాయపట్నం వెళ్లే రహదారికి ఎడమవైపు దుబ్బలవాడ మీదుగా ఏర్పాటు చేసిన 11 కేవీ విద్యుత్ లైన్‌కు సుమారు 33 స్తంభాలు మండల కేంద్ర పరిధిలో ఉన్నాయి. ఈ లైన్లను ఇళ్ల మధ్య నుంచి తీసేసి రహదారి వెంబడి మార్చాలని ప్రజలు కోరుతున్నారు.



ఇంటి పక్కనే ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్

వర్షాకాలంలో ప్రమాదాలు..

వర్షాకాలంలో వానలు, తుఫానుల సమయంలో ఉరుములు మెరుపులతో ఇళ్లలో చాలా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో ఓ బాలుడు ఇంటి పైన ఆడుకుంటూ విద్యుత్ వైర్‌కు సమీపంలోకి వెళ్లగా, తండ్రి వెంటనే గమనించి పక్కకు తొలగించడంతో చేతికి చిన్న గాయంతో, త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. మరోవ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై స్పృహ తప్పి పడిపోగా గృహ యజమాని ప్రథమచికిత్స చేయడంతో ప్రాణాపాయం తప్పింది. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

షిఫ్టింగ్ చార్జీలు చెల్లిస్తేనే లైన్ మార్పిడి..

విద్యుత్‌లైన్లతో ప్రమాదాలు జరిగిన నేపథ్యంలో ఈ విద్యుత్ లైన్లను వెంటనే రహదారుల వెంబడి మార్చాలని పదేళ్లుగా ప్రజలు అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఏమీ పట్టనట్టుగా ఉన్నారనే విమర్శలు ఉన్నాయి. చివరికి మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సమస్య విన్నవించగా విద్యుత్‌శాఖ అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించి సుమారు 33 స్తంభాలు ఉండగా వీటన్నింటినీ షిఫ్టింగ్ చేయాలంటే సుమారు రూ.10లక్షల పైనే ఖర్చవుతుందని అంచనా వేశారు. షిఫ్టింగ్ చార్జీలు చెల్లిస్తే వెంటనే షిఫ్టింగ్ చేస్తామని అధికారులు చెప్పడంతో అంత మొత్తం చెల్లించలేమని ప్రభుత్వమే సమస్యను గుర్తించి పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

భయంగానే జీవిస్తున్నాం



ఇంటిపై చేతికి అందే ఎత్తులో విద్యుత్ లైన్లు ఉండడంతో ఇంటిపైకి వెళ్లేందుకు భయపడాల్సి వస్తోంది. పిల్లలను ఇంటిపైకి వెళ్లకుండా ఆపాలన్నా జాగ్రత్తపడాల్సి వస్తోంది. అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కరించాలని కోరుతున్న. – బండమీది గోపి, స్థానికుడు

ప్రభుత్వం పట్టించుకోవాలి



పదేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇళ్ల మధ్య ఉన్న విద్యుత్ లైన్లతో ఇబ్బంది పడుతున్నాం. ఇప్పటికే వీటితో ప్రమాదాలు జరిగాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు సమస్య గుర్తించి పరిష్కరించాలి.

– గుమ్ముల మల్లేశ్, స్థానికుడు

సమస్య పరిష్కరిస్తాం

మండల కేంద్రంలో చాలా ఏళ్లుగా ఈ సమస్య ఉంది. విద్యుత్ లైన్ షిఫ్టింగ్ కోసం ఎల్‌పీ ఓహెచ్ స్కీం కింద ప్రపోజల్స్ పంపించాం. అనుమతులు కూడా వచ్చాయి. కానీ బడ్జెట్ రిలీజ్ కాలేదు. బడ్జెట్ మంజూరు కాగానే వెంటనే పనులు ప్రారంభించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం.

– శ్రీనివాస్, విద్యుత్‌శాఖ ఏఈ, వెల్గటూర్

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

జగిత్యాల: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని పోర్ట్ హైస్కూల్, న్యూ హైస్కూల్, టీట్‌బజార్, ఖాజీపుర, ధరూర్ క్యాంప్ పాఠశాలల్లో రూ.2.93 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు గట్టు సతీశ్, రాంకుమార్, వొద్ది శ్రీలత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్

ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల: మానవతా దృక్పథంతోనే ఆపరేషన్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఆస్పత్రిలో నిరుపేదలకు ఉచితంగా కంటిశస్త్రచికిత్సలు చేశారు. విజయ్, రాజన్న, కోటేశ్వర్‌రావు, అజిత్‌రావు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరంలాంటిది

జగిత్యాలరూరల్: నిరుపేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. ఈ మేరకు గురువారం బీఆర్‌ఎస్ కార్యాలయంలో రూరల్ మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.7లక్షల విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. ఎంపీపీ రాజేంద్రప్రసాద్, సింగిల్‌విండో చైర్మన్ సందీప్‌రావు, రైతుబంధు కన్వీనర్ రవీందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెరుకు జాన్, మండల ప్రధాన కార్యదర్శి ఆనందరావు పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమమే ధ్యేయం

రాయికల్: యాదవుల సంక్షేమమే ధ్యేయమని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని ధర్మాజీపేటలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీకృష్ణ మందిరం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ యాదవుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గొర్రెల పంపిణీ చేపట్టారని, దీంతో నిరుపేద యాదవులు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, సర్పంచ్ స్నేహలత, ఉపసర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ మోహన్‌రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అనుపురం శ్రీనివాస్‌గౌడ్, నాయకులు తలారి రాజేశ్, శ్రీనివాస్‌గౌడ్, గంగరాజం, సోమేశ్, రాజేందర్, మహేశ్, అధికార ప్రతినిధి హరీశ్‌రావు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే



కరాటే శిక్షణలో విద్యార్థులు

కోరుట్లరూరల్: బాలికల ఆత్మరక్షణకు కరాటే ఉపయోగపడుతుందని హెచ్‌ఎం కె.లలిత అన్నారు. ఈ మేరకు మండలంలోని మోహన్‌రావుపేట ఉన్నత పాఠశాలలో కరాటే కోచ్ అల్లె రమేశ్ ఆధ్వర్యంలో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్‌లో భాగంగా కరాటే శిక్షణ తరగతులు ప్రారంభించారు.

వీడీసీ వేలం అడ్డుకున్న యువకులు

మల్లాపూర్: మండలంలోని వేంపల్లిలో గురువారం గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ) సభ్యులు నిర్వహిస్తున్న వేలాన్ని యువకులు అడ్డుకున్నారు. గ్రామంలో పలు దుకాణాల నిర్వహణకు వీడీసీ సభ్యులు వేలం వేయడంపై సదరు యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీడీసీ సభ్యుల వల్ల గ్రామంలోని యువత ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వీడీసీ సభ్యుల సమావేశం యువకుల రాకతో రసాభాసగా మారింది. యువకుల అడ్డగింతతో వీడీసీ సభ్యులు వేలం నిలిపివేయడంతో వివాదం సద్దుమణిగింది.

సంక్షిప్త వార్తలు

✦రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలి

మెట్‌పల్లి: మున్సిపాలిటీకి రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం గురువారం కలెక్టర్ యాస్మిన్ భాషాను కలిసి విజ్ఞప్తి చేశారు. రెగ్యులర్ కమిషనర్ లేకపోవడంతో పాలనా వ్యవహారాలు సక్రమంగా సాగడం లేదని, అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో ముందుకు పోవడం లేదని వివరించారు. త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

✦డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన వారు పోలీస్‌స్టేషన్‌లో హాజరవ్వాలి

జగిత్యాలక్రైం: జగిత్యాలరూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌లో దొరికి కేసు నమోదైన వారు శుక్రవారం ఉదయం 8 గంటలకు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో హాజరు కావాలని రూరల్ ఎస్సై అనిల్ తెలిపారు.

✦డీజిల్ కలిపి పిచికారీ చేయొద్దు

కథలాపూర్: రైతులు వరిపొలంలో యూరియాతోపాటు డీజిల్ కలిపి పిచికారీ చేయొద్దని కథలాపూర్ ఏవో యోగితా సూచించారు. ఈ మేరకు కథలాపూర్‌లో గురువారం వ్యవసాయశాఖ కార్యాలయంలో రైతులతో ఆమె మాట్లాడారు. డీజిల్‌తో వరిపంటలో నీటిపై పొరగా ఏర్పడి మొక్కకు సరిపడే గాలి లేకుండా చేసి వరిపంటకు తీవ్ర నష్టం జరుగుతుందని ఏవో వివరించారు.

✦ఆధార్‌కార్డు అప్‌డేట్ చేసుకోవాలి

పెగడపల్లి: ఆధార్‌కార్డు పొంది పదేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డును విధిగా అప్‌డేట్ చేసుకోవాలని ఆధార్ కేంద్రం నిర్వాహకుడు స్వర్గం రవి కోరారు. ఈ మేరకు అధికారులు ఆదేశాల మేరకు మండలంలోని దోమలకుంటలో ఆధార్ అప్‌డేట్ కోసం కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

✦సూపర్‌వైజర్లను బదిలీ చేయాలి

మెట్‌పల్లి: మెట్‌పల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టులో ఏళ్ల తరబడి పనిచేస్తున్న సూపర్‌వైజర్లను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని సహకార సంఘం డైరెక్టర్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దశాబ్దానికి పైగా ఇదే ప్రాంతంలో పనిచేస్తున్న పలువురు సూపర్‌వైజర్లు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన వెన్నుగుమట్ల పంచాయతీ పాలకవర్గం



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న పాలకవర్గం

గొల్లపల్లి: జగిత్యాల నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ యాస్మిన్ బాషాను మండలంలోని వెన్నుగుమట్ల సర్పంచ్ గుడ్ల లక్ష్మీ రాజేశం దంపతులతో పాటు పాలకవర్గం గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అలాగే యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, యాదవ యూత్ నాయకులు బూసత్తి రాకేశ్ ఉన్నారు.

వసతిగృహాల్లో సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం ఇస్తున్న ఏబీవీపీ నాయకులు

జగిత్యాల: బీసీ బాలికల వసతి గృహంలో సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బీసీ సంక్షేమ వెల్ఫేర్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ బాలికల వసతి గృహంలో సరైన వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. నల్ల నవీన్, అంజి, వికాస్, నరేంద్ర, మోహన్ ఉన్నారు.

గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి

మెట్‌పల్లి: గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేయాలని గల్ఫ్ బోర్డు జేఏసీ చైర్మన్ గుగ్గిళ్ల రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జేఏసీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలన్నారు. గల్ఫ్‌లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు. ఎంపీపీ మారు సాయిరెడ్డితో పాటు సుందరగిరి శంకర్, పుప్పాల లింబాద్రి, అజీమ్, బైరి రవి, శ్రావణ్ పాల్గొన్నారు.

వెంకన్న కల్యాణానికి ఎమ్మెల్సీకి ఆహ్వానం



ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానపత్రిక ఇస్తున్న గ్రామస్తులు

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామస్తులు గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను కలిశారు. గ్రామంలో 5న జరిగే వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానపత్రిక అందించారు. మాజీ జెడ్పీటీసీ జితేందర్‌రావు, మాజీ సర్పంచ్ గొడిశెల గంగాధర్, దావ సురేశ్, నారాయణ ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్



రోడ్డుపైకి నీళ్లు.. రాకపోకలకు ఇబ్బంది

కథలాపూర్: మండలంలోని సిరికొండ-తక్కళ్లపెల్లి గ్రామాల మధ్య తక్కళ్లపెల్లి శివారులో రోడ్డుపైకి పంటపొలాల్లో నుంచి నీళ్లు వచ్చి చేరడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుపై నీరు నిల్వ ఉండడంతో గుంతలమయంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు చేయించి రోడ్డుపైకి నీళ్లు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సంప్రదించాల్సిన అధికారిపేరు : రాజు, ఆర్‌అండ్‌బీ ఏఈ, కోరుట్ల
ఫోన్ నంబర్ 94408 18880

గంగపుత్రుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కోరుట్లటౌన్: రాష్ట్ర ప్రభుత్వం గంగపుత్రుల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తుందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని ఆనందనగర్‌లో గంగపుత్ర కులోన్నతి సంక్షేమ సంఘ భవనానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, వైస్‌చైర్మన్ గడ్డమీది పవన్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దేశవేని మోహన్, కార్యదర్శి పందిరి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, సంఘం ప్రతినిధులు పల్లికొండ లక్ష్మీరాజం, జగ్గల్ల నడిపి నర్సయ్య, జుంబర్తి రమేశ్, దువ్వాక సత్యనారాయణ, జుంబర్తి రంజిత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

ఆర్పీలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి

02కెఆర్‌టి16: వినతిపత్రం ఇస్తున్న కోరుట్ల ఆర్పీలు

కోరుట్లటౌన్: మున్సిపల్ మెప్మాలో పనిచేస్తున్న ఆర్పీలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు కోరుట్ల ఆర్పీలు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఆరోగ్య బీమా సౌకర్యం, డ్రెస్ కోడ్, ఐడీకార్డులు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ జీవో 164లో ఆర్పీలకు ఇబ్బందిగా ఉన్న నిబంధనలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కోరుట్ల ఆర్పీ అధ్యక్షురాలు ఎం.అనిత, కార్యదర్శి మానస, కోశాధికారి వసంత, ఉపాధ్యక్షురాలు జి.మాధవి, సహాయకులు ఏ.మాధవి, శ్రావణి, మాధురి, గీత, రూప, కవిత, లత, టి.మాధురి, వనిత, జి.లావణ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

కోరుట్లరూరల్: నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. సంగెం, నాగులపేట గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణాలకు ఈజీఎస్ నిధులు రూ.20లక్షల చొప్పున, గుమ్లాపూర్‌లో సీసీరోడ్లకు రూ.45 లక్షలు, వెంకటాపూర్‌లో సీసీరోడ్లకు రూ.20 లక్షలు మంజూరు కాగా ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. వెంకటాపూర్‌లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. నూతనంగా నిర్మించిన జైకిసాన్ మున్నూరుకాపు సంఘ భవనాన్ని ప్రారంభించారు. రైతుబంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటి స్వరూపారాణి, సర్పంచుల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, డీఈ గోపాల్, సర్పంచులు చెప్యాల నర్సయ్య, యాదగిరి అమ్మాయి, తోట శారద, భాస్కర్‌రెడ్డి, జిల్లా పీఏసీఎస్ చైర్మన్ల ఫోరం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నర్సారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు నత్తి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కనుల పండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేద పండితులు



కల్యాణంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

జగిత్యాలరూరల్: మండలంలోని తాటిపల్లి గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు కల్యాణోత్సవం నిర్వహించారు.

మేడిపెల్లిలో..

మేడిపెల్లి: మండలంలోని పోరుమల్లలో గురువారం శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ 38వ వార్షికోత్సవం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు, సర్పంచ్ నారాయణరెడ్డి, రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, తుల ఉమ పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

పెగడపల్లి: కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎల్పీవో కనకదుర్గ కోరారు. ఈ మేరకు మండలంలోని అయితిపల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆమె సందర్శించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వసతులు, కంటి పరీక్షలు జరుగుతున్న తీరును ఆమె పరిశీలించారు. అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగం చేశారని నిధుల వినియోగంపై విచారించాలని గ్రామానికి చెందిన బొమ్మగోని రాకేశ్‌గౌడ్ డీఎల్పీవోకు ఫిర్యాదు చేశారు. వైస్ ఎంపీపీ గంగాధర్, ఎంపీడీవో పుల్లయ్య, ఎంపీవో మహేందర్ పాల్గొన్నారు.

రాయికల్ మండలంలో..

రాయికల్: కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ జాదవ్ అశ్విని అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని శివాజీనగర్ గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు. అనంతరం నర్సరీ, పల్లెప్రకృతి వనాలను పరిశీలించారు. సర్పంచ్ మన్నెగుండ్ల వెంకమ్మ, కార్యదర్శి దివ్య, జ్యోతి, కారోబార్ జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ మండలంలో..

మల్లాపూర్: మండలంలోని సాతారంలో కంటివెలుగు వైద్యశిబిరాన్ని సర్పంచ్ బొడ్డు సుమలతతో కలిసి మండల వైద్యాధికారి వాహిని ప్రారంభించారు. ఎంపీవో జగదీష్, సర్పంచ్‌లు మైదాసు శ్రీనివాస్, బొడ్డు సుమలత, ఎంపీటీసీలు గున్నాల శ్రీనివాస్, క్యాతం సుజాత, ఉపసర్పంచ్ మెడ కొక్కుల శ్రీనివాస్‌యాదవ్, కార్యదర్శి నరేశ్, ప్రత్యేక వైద్యాధికారులు డాక్టర్ నాగార్జున, డాక్టర్ రాహుల్ శర్మ, హెల్త్ సూపర్‌వైజర్లు ఇందిర, శ్రీనివాస్, నాయకులు ఆదిరెడ్డి, రాజేశ్, నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.